589) బౌళి రామక్రియ / కాంభోజి

ప॥ అన్నిటా ఘనుడు దాను అందుకేటిదే। వున్నట్టె చెప్పగదరే వూరకుండనేలా॥

చ॥ చెలులదా నంపినాడు చెంత నే రాకుండగాను। అలిగి వుందాన దొల్లె అందుకేటిదే।
కలగి ముంగోపమున కాని వొట్టువెట్టుకొంటి। పిలిపించరాదు నాకు పిన్నదాననేను॥

చ॥ ముంచి లేక లంపినాడు మొక్కితి నే నన్నాడు। యెంచితే నెంతయిన గద్దు యేమందునే।
పంచుక యిందరిలోన బంతమెల్ల నాడుకొంటి। అంచల నాకు రారాదు ఆటదాననేమి॥

చ॥ సంగడి గూచున్నాడు చనవెల్ల నిచ్చినాడు। యెంగిలి మోవడిగీని యేమందునే।
సంగతై శ్రీవేంకటేశ్వరుడిట్టె నన్నుగూడె। చెంగట మెచ్చగరాదు సిగ్గుతోడి నేను॥